# రాశి ఫలాలు

జూన్ 30, 2018 నుంచి ఆగస్టు 31, 2018 వరకు




సమస్కరోమి - అంతర్జాల తెలుగు త్రైమాసిక పత్రిక

రాశి ఫలాలు


నిర్వహణ

## చింతా గోపీ శర్మ సిద్ధాంతి, పంచాంగ కర్త

## లక్ష్మీ లలితా వాస్తు జ్యోతిష నిలయం

పెద్దాపురం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్

9866193557, 9989088557

www.teluguastrology.net

విశ్వజ్యోతిష్య సామ్రాట్, గౌరవ జ్యోతిష శిరోమణి, హానర్ అవార్డు గ్రహీత, ద్వి స్వర్ణకంకణ సన్మానిత,

**శ్రీ చింతా గోపీశర్మ సిద్ధాంతి** గారు అందిస్తున్న రాశి ఫలాలు - జూన్ 1, 2018 నుంచి ఆగస్టు 31, 2018 వరకు




వివాహ సంబందాలు కలుపు కొంటారు, ఒప్పందాలలో ఒక నిర్ణయానికి వస్తారు. అనవసరపు విషయాలలో తల దూర్చుట మంచిది కాదు, ఇచ్చిన అప్పు సమయానికి తిరిగి ఇవ్వక పోవడముతో ఇబ్బంది కలుగవచ్చు. డబ్బు విషయములో జాగ్రత వహిచుట మంచిది. లేనిపోని మొహమాటము లకు పోకండి. కొన్ని విషయముల వల్ల కొంత నష్టము తప్పదు. మీకు కావలసిన వారి వైఖరి మనస్తాపము కలిగిస్తుంది. ఖర్చులు శుభకరముగా వుంటాయి. ఒక వస్తువు విషయములో సమస్య వస్తుంది. వ్యాపారులకు ఉద్యోగస్తులకు పై అధికారుల దాడులు ఉండవచ్చు. కొంత మంచిగాను కొంత చెడ్డగాను వుంటుంది, కాని కొత్త వ్యక్తులతో జాగ్రత్త గా ఉండుట మంచిది. చాల రోజులుగా కలువని బంధువులను గాని, మిత్రులను గాని కలుసుకొంటారు, ఆర్ధిక ఇబ్బందిని తొలగించు కొనుటకు నూతన కార్యక్రమాలను ప్రారంభిస్తారు. లక్ష్మి గణపతికి క్షిరాభిషేకము శుభము.




బంధువుల వివాహ వేడుకల విషయములలో పాల్గొంటారు, బందువులు మిమ్మలిని గౌరవముగా చూస్తారు. ఒకరివల్ల మీకు సమస్య అదురు అయ్యే ప్రమాదముంది జాగ్రత్త. ఇంటిలోని వారి ఆరోగ్యముపట్ల శ్రద్ద వహించండి. ప్రతి పని ఆలోచించి చేయడము మంచిది. అడ్వకెటులు,రవాణా వారు జాగ్రత్త వహించాలి. కొన్ని విషయాలు మిమ్మల్ని బాధకలిగిస్తాయి. కొత్త పనులు వాయిదవేయడము మంచిది. కొందరు మిమ్మల్ని బాదపెట్టే అవకాశముంది. ఆర్ధక లాభాల కోసము ప్రయత్నము ఫలిస్తుంది. ఆర్ధికపర లాభాలు వ్యాపార పురోభివృద్ధి కలుగుతాయి. మంచిగానే వున్నప్పటికీ ఖర్చు విషయములో ఇబ్బంది ఉండగలదు. ఒక వ్యవహారములో ఒకరితో గొడవ పడే అవకాశం వున్నది. మీకు ధన మరియు వ్యవహారాల పరముగా కొంత నష్టాన్ని కలుగ వచ్చు. సుందరకాండ 18 వ సర్గం పారాయణ శుభము.




డబ్బు అనుకొన్న సమయానికి అందక చిరాకులను ఎదుర్కొంటారు. మొహమాటానికి పోవటం వల్ల వలన ఆర్ధిక నష్టము ఏర్పడవచ్చు. సెక్యులేషన్ నష్టము. పనులు ఆలస్యము అగుట, ఊహించని ఖర్చులు ఉండగలవు. బ్యాంకు వ్యవహారాలు మరియు ఒప్పందాలలో తగు జాగ్రత్త అవసరము. పనుల ఆటంకము వలన మనస్తాపము కలుగవచ్చు, అనుకొన్నది సాధించడానికి సహనము వహించుట మంచిది. ఏజంటులకు కొంత నిరుత్సాహముగా ఉండవచ్చు. మీ వ్యాపారానికి కావలసిన ధనమును బ్యాంకు ద్వారా పొందుతారు. ప్రయాణాలలో విపరీత ఖర్చులు చేస్తారు. వ్యాపార లాభాలు ఉన్నప్పటికీ మనస్సుకు ఆనందము వుండదు. డబ్బు జాగ్రత్త పెట్టే విషయములో మెలకువవహించండి. మిత్రుల సహకారముతో ఒక శుభకార్యక్రమము తలపెడతారు. దైవదర్శనకై యాత్రలు చేస్తారు, వెంకటేశ్వర స్వామివారిని తులసితో అర్చన చేయించుట శుభము.




మీ వారిని సంతృప్తి చెందించడానికి చాల ఇబ్బంది పడతారు, కొన్ని రహస్యాలు బయట పడడముతో వివాహాది శుభ కార్యక్రమములకు ఇబ్బంది కలుగగలదు. కొన్ని విషయాలలో ఆచితూచి వ్యవహరించుట మంచిది. ధనపర ఖర్చు పెరుగుతుంది. భాగస్వామిక వ్యవహారాలకు దూరముగా ఉండుట మంచిది. గౌరవ విషయములో భంగము కలుగవచ్చు. ఇష్టమైన వారికి ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి చాలప్రయత్నము చేస్తారు. ధనము మంచి నీరులా కర్చు పెట్టవలసి వస్తుంది. వ్యాపారము బాగా సాగుతుండడముతో డబ్బు ఇబ్బంది తగ్గుతుంది. కొంచెము శ్రమ పట్టుదల అవసరము, కొన్ని కార్యక్రమములు మీకు అనువుగా వుండడముతో మనస్సు ఆనందముగా వుంటుంది. పోయిన వస్తువులు తిరిగి లభించే అవకాశము వున్నది. దూర ప్రయాణము వాయిదా వేయుట మంచిది. పూర్వపు మిత్రులను కలుసుకొంటారు. స్త్రీలు తల పెట్టిన పనులు ఇబ్బంది లేకుండా ముందుకు సాగుతాయి. లక్ష్మి నరసింహ కవచ పారాయణ శుభము.




మీరు పట్టినదల్లా బంగారమా? అన్నట్లు వుంటుంది, వివాహాది వేడుకలలో పాల్గొంటారు. ధనాదాయము పెరుగుతుంది. నూతన వ్యవహారములుకు శ్రీకారం చుడతారు. వృత్తిపర పనులలో ఒత్తిడి శ్రమ అధికము అవుతుంది. మీ పేరు ప్రతిష్టలు పెరుగ గలవు. పై అదికారులమన్ననలు ఉద్యోగపు వృద్ధి కలుగును. పోయిన వస్తువులు తిరిగి లభించు అవకాశమున్నది, ఇంటిలో శుభకార్యక్రమములు జరుపుతారు. మీరు తెలివి తేటలతో వ్యవహరించుట వల్ల శుభమే కలుగుతుంది. ఆదాయము వృద్ధిచెందుతుంది. నూతన పెట్టుబడుల విషయములో ఆచితూచి వ్యవహరించుట మంచిది. కొత్త వ్యక్తుల వల్ల మీ ఇంటిలో మీ పిల్లల విషయములో సమస్యలు రావచ్చు జాగ్రత్త వహించండి. గృహమునకు కావలసిన వస్తువులు సమకూర్చుకొంటారు. ఆంజనేయ స్వామి వారికి సింధూర పూజ చేయించుట శుభము.




పిల్లల విద్యా విషయమై తర్జన భర్జనలు పడతారు. పూర్వపు చిరాకులు తొలగుతాయి. వృత్తి పర వ్యాపకాలు పెరుగుతాయి. ఇల్లు బంధువులతో ఆహ్లాదముగా వుంటుంది. అనుకోని ఖర్చులు ఇబ్బంది పెడతాయి. కొన్ని వ్యాపార పరమైన ఎదుగుదల మీకు అనుకోని శత్రువులను ఏర్పాటు చేయగలవు. డబ్బు మంచినీరులా ఖర్చు అవుతుంది. కష్టానికి తగిన పలము అందదు,. ఇంటిలోని వారి పరిస్థితి బాధను కోపాన్ని కలిగిస్తాయి. వాహన ప్రమాదము ఉండ వచ్చు జాగ్రత్త వహించండి. వ్యాపారము కుదురు కొంటుంది. ఖర్చులు పెరిగినప్పటికీ పూర్వపు బాకీ వసూలు కావడముతో ఇబ్బంది తొలగవచ్చు. అనుకొన్నలాభాలు మిమ్మల్ని సంతృప్తి పరచినప్పటికి ఇంటిలో గొడవ మనశ్శాంతి లేకుండా చేస్తుంది. జూన్ నెల చివరిలో అశుభ కార్యక్రమానికి వెల్ల వలసి రావచ్చు. రాజకీయ వ్యవహరాలు బెడిసి కొట్టే అవకాశమున్నది జాగ్రత్త వహించండి. నూతన వ్యాపార వ్యవహారములు వాయిదా వేయుట శుభము. గణపతికి గరిక పూజ శుభము.




పెట్టిన కర్చులు మీ పిల్లలకు గాబట్టి బాధపడరు. వృత్తి వ్యాపారాల సమస్యలు ఒత్తిడిని కలిగించినప్పటికీ కష్టపడి దానిని తొలగించుకొంటారు. ఆడవారి విషయాలలో కొంత దూరము మంచిది. పై అధికారులు చెప్పిన పనులలో ఏకాగ్రతతో పూర్తి చేయుట శుభము. ఖర్చు పరిమితికి లోబడి ఉండగలదు. కొన్ని పనులను తప్పక పూర్తి చేయవలసి వస్తుంది. వ్యాపార విషయము లాభ ఫలముగా ఉండును. అనుకొన్న కార్యక్రమము ఒకటి వాయిదా పడవచ్చు. జాయింటు దారులతో జగత్త వహించవలసిన సమయము. జూన్ మధ్యలో కొత్తగా పెట్టుబడి పెట్టి వ్యాపారము చేసే వారికి అనుకుల సమయము గా వున్నది. కొత్తగా స్త్రీల పేరుమీద వ్యాపార స్థిర ఆస్థి కొనుగోళ్ళు వుంటాయి. అనుకొన్న లాభాలు మిమ్మల్ని సంతృప్తి పరచినప్పటికి ఇంటిలో గొడవ మనశ్శాంతి లేకుండా చేస్తుంది. నూతన గృహ లాభములు కూడా వున్నవి. కొందరికి సహాయపడతారు. దూరపు ప్రయాణాలు చేస్తారు. దైవపర కార్యక్రమములు విహార యాత్రలు చేయవచ్చు. లక్ష్మి పూజ శుభము.




ఈ రాశి వారికి జూన్ జులై లు ఎంత మాత్రము బాగాలేదు, ఎక్కువ భాగము అశుభ ఫలము నే సూచించుచున్నది. స్త్రీలు ప్రయాణ విషయములో తగు జాగ్రత్త వహించండి. పై అధికారులు చెప్పిన పనులలో ఏకాగ్రతతో పూర్తి చేయుట శుభము. ఖర్చు పరిమితికి లోబడి ఉండగలదు. కొన్ని పనులను తప్పక పూర్తి చేయవలసి వస్తుంది. వ్యాపార విషయము లాభ ఫలముగా ఉండును. కొత్త ఆలోచనలను విజయవంతముగా అమలు చేయగలుగుతారు. రాజకీయ ఫలములు మాత్రమే బాగున్నవి. గృహ అవసరాలకు మార్పులకు తగిన సమయము. వ్యాపారము పోటీలు పెరగవచ్చు. అనుకొన్న పనులు సాగక ఇబ్బంది పడతారు. శుభ కార్యక్రమ ఆహ్వానాలు వుంటాయి. కొత్తవారితో ఒప్పందాల విషయములు చర్చిచ కుండా ఉండుట మంచిది. కుబేర పాశుపత అభిషేకము మంచిది.




మీకు దూరముగా వున్న వారు దగ్గరవుతారు. వ్యసనాలవల్ల నష్టము. ధనము అవసరానికి చేతికి అందుతుంది. ఉద్యోగ బదిలీలు.గృహప్రవేశములో పాల్గొనుట లేదా కొత్త ఇంటి పనులు ప్రారంభము చేయుట ఉండవచ్చు. విపరీతమయిన ఖర్చు వ్యవహారాలలో మద్యవర్తిత్వము మీకు ఇబ్బందిని కలిగించగలదు. కుటుంబ వ్యవహారాలు వీధిన పడే అవకాశమున్నది. మీ కోపం వల్ల కొందరిని దూరం చేసుకోవలసి రావచ్చు. కొన్ని కొన్ని సమయాలలో డబ్బు అందక చిరాకులు పెరుగుతాయి. జులైలో ఇంటిలో శుభ కార్యక్రమ విషయాలు వివాహ సంరంభాలు వుంటాయి. మద్యవర్తిత్వము వల్ల మీరు మాట పడే అవకాశము వుంది. ఈ జులై చివరిలో కలహములు, పెట్టుబడి నష్టములు, చుట్టాల వల్ల డబ్బు నష్టము వున్నవి, జూదాల జోలికి పోకుండుట మంచిది. ఆగస్టు నెల చివరిలో అనారోగ్యము సూచించుచున్నది. కొన్ని విషయాలు మీ శ్రీమతి సలహాతో చేయడమువల్ల మీకు మంచిది. ఈశ్వరునకు రుద్రాభిషేకము చేయించండి.




ఈ రాశి వారికి చాల బాగున్నది అనుకోన్నపనులను పూర్తి చేయుటే కాక అధికారము, వృత్తి పర సమస్యలు మరియు ఖర్చు ఉండగలదు. శుభ కార్యక్రమములలో పాల్గొనుట లేదా చేయుట గలదు. దైవసందర్శనము చేస్తారు. వచ్చిన అవకాశాన్ని విడుచుట మంచిది కాదు. పూర్వపు వ్యవహారాలలో వున్నా చిక్కులను తొలగించు కొట్టారు. స్త్రీల విషయములలో కొంత జాగ్రత్త అవసరము. ధనము, సంతోషాన్ని కలుగచేయవచ్చు. వీటితోపాటు కొద్దిపాటి అనారోగ్యము కూడా వుండవచ్చు. మీరు చేసిన మేలు మీ శత్రువులను మిత్రులుగా మారుస్తుంది. స్థిరాస్తి కొనుగోలు ప్రయత్నాలు ఊపందుకుంటాయి, నిరుద్యోగులకు కొంత ఉరట లభిస్తుంది. ఇల్లు బంధు మిత్రులతో హడావిడిగా వుంటుంది. ఇష్టాన్నభోజన సౌఖ్యము వస్త్ర లాభాలు, పెద్దవారి దర్శనము, వినోదము, స్త్రీ సోఖ్యము జులైలో ఉండగలదు. సుబ్రమణ్య సహస్రనామావళి పారాయణ చేయండి.




మీ  స్నేహితులే మీపట్ల విరోధులుగా మారే అవకాశముంది, జులైలో ఒక సమస్య విషయములో మీభార్య సహాయము అవసరమవుతుంది. ప్రముఖుల సహాయముతో మీ వృత్తి వ్యాపారాలను పెంచడానికి ప్రయాతాలు చేస్తారు. మానసిక శాంతి లోపిస్తుంది. ప్రతి విషయము అలోచించి నిర్ణయము తీసుకొనుట మంచిది. ఒక స్త్రీ విషయములో అనుకోని చిక్కులు, చిరాకులు ఉండగలవు. విద్యార్ధులు కష్టపడి చదివితేగాని ఉపయోగముండదు. డబ్బు చేతికి అందుతుంది . కానీ ధనపర సమస్యలుపెరుగుతాయి. వస్తువులు కొనే విషయములో ఇంటిలోని వారితో కొంత ఇబ్బంది ఎదుర్కొన వలసి వస్తుంది. కొన్ని పనులు వాయిదా వేయడము మంచిది. కొన్ని విషయాలలో మీకు లాభిస్తుంది. ఖర్చులు పెరుగుతాయి, ఆర్ధిక పరముగా బాగుండలేదు. ఆగస్టులో మీకు పేరు ప్రఖ్యాతులు కలీగే  అవకాశం వుంది. రాజకీయనాయకులకు కూడా గుర్తింపు కలుగుతుంది. విద్యార్ధులకు మెండుగా అవకాశాలు కలుగుతాయి. లలిత సహస్రనామావళితో దుర్గా దేవికి కుంకుమ పూజ చేయించుట మంచిది.




జూలై  చివరిలో దైర్యముతో  కొన్ని అవకాశాలను మీరు అందిపుచ్చుకొంటారు. కొంచెము పరిస్థితి గజిబిజిగా వుంటుంది. వృత్తి వ్యాపారాలు మిశ్రమ ఫలితాలను ఇస్తాయి. కొన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకొంటారు. ఆదాయము సంతృప్తి కరముగనె ఉండగలదు. కొన్ని పనుల ఖర్చు భారము పెరుగుతుంది. కొత్త ఉద్యోగపు అవకాశములు కలసివస్తాయి. జులై చివరి ఆదివారము ప్రయాణములో అపశ్రుతి కలుగవచ్చు. భార్యాభర్తల మద్య గొడవలు రాకుండా చూసుకోనుట మంచిది. అవి ఉద్రేకానికి దారితియవచ్చు. జులై ఖర్చులు మీపరిధులను దాటుతాయి. శుభ కార్యక్రమ పనులు ఎక్కువశ్రమమీద  సాధ్యపడే అవకాశముంది. ఇంటిలోనివారికి అనారోగ్య లోపములు చిక్కులు కష్టాలు అపకీర్తి కలుగ వచ్చు. అనుకొన్న పనులు మందగిస్తాయి. కొన్ని ముఖ్యమైన పనులను  వాయిదా వేయుట మంచిది. మన్యుసూక్త సంపుటితముతో ఆంజనేయ స్వామివారికి అభిషేకము చేయించుట మంచిది.


లక్ష్మి లలితా వాస్తు జ్యోతిష నిలయం
(భువనేశ్వరి పీఠం)

విశ్వజ్యోతిష్య సామ్రాట్, రాష్ట్ర గౌరవ జ్యోతిష్య శిరోమణి, పంచాంగ కర్త, ద్వి స్వర్ణ కంకణ సన్మానిత
"భూవనేశ్వరీ ఉపాసకులు"



చింతా గోపి శర్మ సిద్ధాంతి
ముహూర్త జాతక, వాస్తు, ప్రతిష్ఠాది శుభకార్యములకు సంప్రదించండి

9866193557, 9989088557, 08852243557
chintagopisarma@gmail.com, www.chintagopisarma.com, www.teluguastrology.net
డోర్ నెం. 6-1-17, వర్జులవారి వీధి, పెద్దాపురం - 533 437